# వృద్ధులలో దృష్టి లోపంతో ముడిపడి ఉన్న మేధా క్షీణత

*వృద్ధాశ్రమాలలో ఉంటున్న 60 ఏళ్లు పైబడినవారిలో మేధో సామర్థ్యాల వైకల్యం మరియు దృష్టి వైకల్యం మధ్య గాఢమైన సంబంధాన్ని గుర్తించిన ఎల్వీపిఇఐ పరిశోధనా బృందం. నలుగురిలో ఒకరికి మేధా క్షీణత ఉన్నది. దృష్టిలోపం ఉన్న వారికి మతిభ్రమణం వచ్చే అవకాశాలు 4 రేట్లు ఉన్నాయి. పేపరు హైదరాబాద్ ఆక్యులర్ మోర్బిడిటీ ఇన్ ది ఎల్డర్లీ స్టడీ (హోమ్స్)లో భాగం*

**హైదరాబాద్, xx జూలై 2024:** LV ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్వీపిఇఐ) లోని సామాజిక ఆరోగ్య నిపుణులు వారి అంతర్జాతీయ సహకారులతో కలిసి *బిఎంజె ఓపెన్ యాక్సెస్* అనే శాస్త్రీయ పత్రికలో ప్రచురించిన ఒక కొత్త పేపర్ దృష్టి లోపం ఉన్న వృద్ధులలో మేధో సామర్థ్యాల వైకల్యం అధిక ప్రాబల్యాన్ని వెల్లడిస్తున్నది. వృద్ధులలో నలుగురిలో ఒకరు మేధో సామర్థ్యాల వైకల్యంతో జీవిస్తున్నారని పేపర్ కనుగొన్నది. నిజానికి దృష్టిలోపం లేనివారితో పోలిస్తే దృష్టిలోపం ఉన్నవారికి మేధో సామర్థ్యాల వైకల్యం ఉండే అవకాశం 4 రేట్లు ఉన్నది. మరింత దృష్టిలోపంఉన్న వృద్ధులు మేధో సామర్థ్యాల వైకల్యానికి గురయ్యే అవకాశం ఉందని పేపర్ కనుగొంది. సమీప దృష్టి వైకల్యం (అంటే కళ్లద్దాలు లేకుండా ఫోన్ లేదా పుస్తకాలు చదవలేని స్థితి) కూడా మేధో సామర్థ్యాల వైకల్యంతో సంబంధం కలిగి ఉన్నది. ఇది ప్రతి నలుగురు వ్యక్తులలో ఒకరిని సమీప దృష్టి వైకల్యంతో ప్రభావితం చేస్తున్నది.

తేలికపాటి దృష్టిలోపం ఉన్న వృద్ధులలో 30% కంటే తక్కువమందికి మేధో సామర్థ్యాల వైకల్యం ఉండగా, దృష్టి వైకల్యం మరింత దిగజారుతున్న కొద్దీ ఈ శాతం క్రమంగా పెరుగుతుంది. అధ్యయనంలో అంధత్వం ఉన్నవారు 15 మంది ఉన్నారు. అందులో 60% కొలవగల మేధో సామర్థ్యాల క్షీణతను ప్రదర్శించారు. అదేవిధంగా, వయసుతో పాటు మానసిక క్షీణతకూడా పెరిగింది. మహిళలలో నిలకడగా మేధో సామర్థ్యాల వైకల్య ప్రాబల్యం అధికంగా ఉంటుంది. పురుషులకంటే మేధో సామర్థ్యాల వైకల్యం మహిళలకు 2 రేట్లు ఎక్కువగా ఉంటుందని ఈ అధ్యయనం కనుగొన్నది. మేధో సామర్థ్యాల వైకల్యం తీవ్రరూపాలు మతిభ్రమణానికి (డిమెన్షియా) దారితీస్తాయి.

భారతదేశ వృద్ధ జనాభాలో మతిభ్రమణం మరియు ఇతర రకాల మేధా క్షీణతను అరికట్టడంలో దృష్టిలోపాన్ని పరిష్కరించడం కీలకం కావచ్చని అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయి.

“ఫలితాలు దృష్టిలోపం మరియు మేధో సామర్థ్యాల లోపం మధ్య బలమైన సంబంధాన్ని ప్రదర్శిస్తున్నాయి. ఎక్కువమంది వృద్ధులు వృద్ధాశ్రమాలలో నివసిస్తుండగా, వారి జీవితాలను మెరుగుపరచడంలో మరియు వారి జీవన నాణ్యతను పరిరక్షించడంలో సహాయపడగల సాక్ష్య-ఆధారిత విధాన జోక్యాలు మనవద్ద చాలా తక్కువగా ఉన్నాయి. దృష్టి మరియు మేధో సామర్థ్యాల లోపానికి వారిని పరీక్షించడానికి ఈ పేపర్ ఒక సందర్భాన్ని నిర్మిస్తున్నది. మన పెద్దవారు వారి జీవిత సంధ్యా సమయంలో స్వతంత్రంగా జీవించడంలో మరియు సంతృప్తికరమైన జీవితాలను గడపడంలో ఒక కళ్ళద్దాల జత లేదా సురక్షితమైన శుక్ల శస్త్రచికిత్స ఎంతగానో సహాయపడగలదు,” అన్నారు డా శ్రీనివాస్ మర్మముల, సైంటిస్ట్ మరియు సామాజిక ఆరోగ్య పరిశోధకులు, ఎల్వీపిఇఐ.

వెల్కం ట్రస్ట్/డిబి ఇండియా అలయన్స్ ద్వారా నిధులు సమకూర్చబడిన, డా శ్రీనివాస్ మర్మముల నేతృత్వంలో చేయబడిన హైదరాబాద్ ఆక్యులర్ మోర్బిడిటీ ఇన్ ది ఎల్డర్లీ స్టడీ (హోమ్స్) లో భాగంగా ప్రచురించబడిన 16 పేపర్లలో ఈ పేపర్ ఒక భాగం. హైదరాబాదులోని వృద్ధాశ్రమాలలో నివసిస్తున్న 1,500 మందికి పైగా వృద్ధులు (60 ఏళ్లు మరియు ఆ పైబడిన వయసువారు) పాల్గొన్నారు. ఆ సముదాయంలోని 965 మంది ఈ పేపరులో చేర్చబడ్డారు. వారిలో 60% కు కొద్దిగా ఎక్కువమంది స్త్రీలు. పాల్గొన్నవారిలో దాదాపు 27% మందికి మేధో సామర్థ్యాల వైకల్యం ఉన్నది. అధ్యయనంలో సహ-రచయితలు డా సువర్ణ అల్లాడి, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ (నిమ్హాన్స్), బెంగళూరు; యూఎస్ఎ నుంచి డా డేవిడ్ బ్లూమ్, హార్వర్డ్ యూనివర్సిటీ; డా డేవిడ్ ఫ్రీడ్మాన్, హార్వర్డ్ మెడికల్ స్కూల్; మరియు డా జోషువా ఎర్లిచ్, యూనివర్సిటీ ఆఫ్ మిచిగన్.

## సంపాదకుని వివరణ

**హోమ్స్:** హైదరాబాద్ ఆక్యులర్ మోర్బిడిటీ ఇన్ ది ఎల్డర్లీ స్టడీ భారతదేశంలోని వృద్ధాశ్రమాలలో ఉంటున్న వృద్ధులలో చేయబడిన అత్యంత సమగ్ర నేత్ర ఆరోగ్య అధ్యయనాలలో ఒకటి. 41కి పైగా వృద్ధాశ్రమాలలో ఉన్న 1,515 మందికూడా ఇందులో పాల్గొన్నారు. అధ్యయన నమూనా పరిమాణం చాలా పెద్దది. దృష్టి తీక్షణతతో కూడిన సమగ్ర కంటిపరీక్ష మరియు జ్ఞానాన్ని అంచనా వేయడానికి ఒక ప్రామాణిక ప్రశ్నావళి ఉపయోగం ఈ అధ్యయనానికి ప్రధానమైనవి.

***పేపరును ఇక్కడ చదవండి:*** https://bmjopen.bmj.com/content/14/7/e084348

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 308 కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 68 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.